

# మొగలి పువ్వు

ప్రియదర్శిని ఎల్లాప్రగడ

ఏ మహానుభావుడు కనిపెట్టాడోగానీ అసలా పదంలో ఎంత తియ్యదనం.. ఎంత అమృతం.. ఎంత మృదు మధురమైన పదం.. కాళిదాసుకి అమ్మవారు కాళికాదేవి అతని నాలుకపై బీజాక్షరాలు రాసిందట. ఆ బీజాక్షరాలు ఏమిటో.. వాటికర్థం ఏమిటో.. వాటిని ఉచ్చరిస్తే మరి ఆ తల్లి కనబడుతుందో లేదోగానీ నాకు మాత్రం ఆ బీజాక్షరాలకంటే కూడా ఉత్కృష్టమైన పదం 'అమ్మ'.

ఎందుకంటే లిటరల్‌గా మరణశయ్య మీదున్న నేను బాధతో మూలుగుతూన్నప్పుడు నాకు తెలీకుండానే నేనుచ్చరించిన పదం 'అమ్మా'. మరుక్షణం ఏమయిందో తెలీదుగానీ నాకు స్పృహ వచ్చిన తరువాత డాక్టర్లు చెబితే విన్నా అమ్మ ఇచ్చిన మూత్రపిండంతోనే నేను బతికానని. ఎప్పుడూ ఇవ్వటమే తెలిసిన అమ్మ తన శరీరంలోని ఒక భాగాన్ని... ఒకప్పుడు తన శరీరంలో ఒక భాగంగా వున్న నాకు.. ఏదో తాయిలాన్నిచ్చినంత తేలిగ్గా ఇవ్వగలిగిందంటే ఇంకా అనుకోవటానికయినా అనటానికయినా ఏముంటుందని?

ఆలోచనల వాయురథంలో తేలిపోతున్నాడు డాక్టర్ యుగంధర్. తల్లి జ్ఞాపకాల ఒడిలో మత్తుగా వోలలాడుతున్నాడు.

తనకి జరిగిన ఈనాటి సన్మానం తనది కాదు.. తన తల్లిది! తన ద్వారా లబ్ధి పొందటానికి ఏ చిన్న కారణం దొరుకుతుందా అని పందికొక్కుల్లా వెతికే స్వార్థపరులకి తన పుట్టిన రోజొక వంక దొరికింది తనని ఎమోషనల్ ఎక్స్‌ప్లాయిట్ చెయ్యటానికి. తనకి బాగా తెలుసు మనుషుల గురించి, ఎందుకింత ఆర్భాటమని అడిగితే వాళ్లనుంచీ అమాయకంగా వచ్చే జవాబు "మీ లాంటి గొప్ప పురుషులు చేసుకోకపోతే ఆర్డినరీ మనుషులు చేసుకుంటారా సార్?'' అని ఎదురు ప్రశ్న.

ఇదే మనుషులు కొన్ని సంవత్సరాల క్రితం ఏమయ్యారు? డబ్బుల్లేని సమయంలో కూడా ఒక్కో రూపాయి కూడబెట్టి తన కోసం లెదర్ షూస్‌కొని, దానిని తనకి పుట్టినరోజు కానుకగా ఇచ్చి 'ఈ షూస్ మీకు హుందానిస్తాయి' వీటిని మీరెప్పుడూ వేసుకుంటూండాలి'' అని తన భార్య సౌమ్య ప్రేమగా ఆర్డర్ చేసినప్పుడు.. చాలా పుట్టిన రోజులు అనామకంగా వెళ్లిపోయాయి. అప్పుడు వీళ్లంతా ఎక్కడున్నారు? వ్యక్తిగానూ, వృత్తిపరంగానూ తనెంత ఎదిగాడో తనెప్పుడూ వూహించనిది.. భగవంతుణ్ణి ఇంకేమని

అడగాలో కూడా తెలియని పరిస్థితి ఈనాడు తనది.

పుట్టినరోజు కోసం ప్రత్యేకంగా తయారు చేసిన వేదిక శోభాయమానంగా వుంది, ఎక్కడ చూసినా పువ్వులు-పుష్పగుచ్ఛాల రూపంలోనూ, దండల రూపంలోనూ, మిడిమిడిగా నవ్వుతూ ప్రతివాళ్లనీ పలకరించుతున్నాయి, జనాల హడావుడి...సందడి...కలకలలూ కిలకిలలూ..పరిచయం వున్నవాళ్లవరో లేనివాళ్లెవర తెలీటం లేదు.కానీ అందరూ తనకి నిండు నూరేళ్లూ ఆయుష్షుంటూ గ్రీటింగ్స్‌చెబుతున్నారు. దాని తరువాత డిన్నరట.. ఆ తరువాత మ్యూజికల్ నైటట. ఏవేవో హడావుడులు చేశారు సోకాల్ట్ వెల్ విషర్స్.

* * *

బక్కమ్మ ఒక ఆదివాసీ స్త్రీ, బక్కమ్మనే పేరెందుకు పెట్టారోగానీ నిజానికి ఆమేమీ బక్కగా వుండదు. దానికి వ్యతిరేకంగా వుండే స్థూలకాయం ఆమెది. బక్కమ్మకు బదులుగా 'బండమ్మ' అనే పేరు పెడితే బాగుండేదేమో. ఆమె భర్త ఎక్కడున్నాడో ఎవరికీతెలీదు. అసలు వున్నాడో లేదో కూడా అనుమానమే, కానీ చంకలో ఒక పిల్లాణ్ణేసుకుని తిరిగేది ఎప్పుడుచూసినా. బస్‌స్టాండ్ దగ్గర ఆడుక్కుంటూనో.. బడ్డీ దుకాణాల బయట ఆరగ్లాసు టీ తను తాగుతూ, పిల్లాడికి తాగించుతూనో.. డబ్బున్న వాళ్లిళ్లల్లో పాచిపన్లు చేస్తూనో... పోలీస్ స్టేషన్‌లో పోలీసులతో సరసాలాడుతూ లేక వాళ్ల చేత తన్నులు తింటూనో- ఇలా ఎన్నో రకాల చోట్ల ఎన్నో రకాలుగా కనిపించేది బక్కమ్మ, ఎప్పుడు పని చేస్తూన్నా పిల్లాడు మాత్రం చంకలోనో.. ఆమె చెయ్యి పట్టుకుని నడుస్తూనో కనిపించేవాడు ఆవూరి జనాలకి. ఎప్పుడూ చింపిరి జుట్టు... పీలికలయిన చీర...చిరిగిన జాకెట్టు ... ఆమడ దూరంలో వుండగానే గబ్బుకొట్టే శరీరం, విచిత్రమేమిటంటే ఆ పిల్లాడు కూడా ఆ రూపానికీ, ఆగబ్బుకీ అలవాటు పడిపోయాడు.

> "ఆ దిక్కుమాలిన నాయాళ్లు ఒకళ్లకొకళ్లు ఏమయితే నాకేమయింది? నాక్కావలసింది డబ్బు! నాకు, నా పిల్లాడికీ కడుపు నింపుకోవటానికి కాస్త ఇచ్చినవాడెవడితో నన్నాపోతా.. ఎవ్వతికన్నా గిన్నెలు కడిగి పెడతా-"

ఆ గ్రామ సర్పంచ్ ఇంట్లో కొంతకాలం పని చేసింది బక్కమ్మ. ఆమెని పనిలో ఎవరయినా పెట్టుకున్నారంటే వేరే గత్యంతరం లేక పెట్టుకున్నారనే తప్ప ఆమె మీద జాలి తలచో లేక నమ్మకం వుండో కాదని ఆ గ్రామంలో అందరికీ తెలుసు, ఎందుకంటే వూళ్లో ఎన్నో ఇళ్లల్లో ఎన్నోసార్లు దొంగతనాలు చేసిన ఆమె చాలాసార్లు పట్టుబడిపోవటం వల్ల. మగవాళ్లతో విచ్చలవిడిగా యధేచ్ఛగా తిరగటం వల్ల. తిరగటమంటే తిరగటంకాదు... ఆ తిరుగుబోతుదనంలో ఆమెకి వావివరసలుండవు. ఒక ఇంట్లో వయసుకొచ్చిన కొడుకుంటే, ఆ కొడుకుతోనూ తిరుగుతుంది, ఆ కొడుకుని కన్న తండ్రితోనూ తిరుగుతుంది. తెలిసిన వాళ్లో ఆమెకి దగ్గరవాళ్లో ఈ విషయం మీద ప్రశ్నిస్తే చెబుతుంది "ఆ దిక్కుమాలిన నాయాళ్లు ఒకళ్లకొకళ్లు ఏమయితే నాకేమయింది? నాక్కావలసింది డబ్బు! నాకు, నా పిల్లాడికీ కడుపు నింపుకోవటానికి కాస్త ఇచ్చిన వాడెవడితోనన్నాపోతా.. ఎవ్వతికన్నా గిన్నెలు కడిగి పెడతా-" ఇదీ ఆమె ఇచ్చే వివరణ.

అప్పుడప్పుడు గ్రామ ప్రజలతో విచక్షణ లేకుండా తగాదాలకి దిగేది, ఆ సమయంలో ఆమె నోటి నుంచీ వచ్చే బండ బూతులు బహుశా కరుడు కట్టిన మొరటు మగాళ్ల నోళ్లలోంచీ కూడా వినమేమో. అందుకే ఆమె నోటికి దడిచి, ఆమె నోట్లో నోరు పెట్టటానికెవ్వరూ సాహసించరు, దానికి తోడు కల్లుతాగినప్పుడు ఆమెనెవరన్నా ఇరిటేట్ చేస్తే ఇంక చెప్పక్కర్లా. నోట్లో బీడీ పెట్టుకుని, పైట కొంగుని రెండు వక్షోజాల మధ్య తాడులా మెలేసి, తిప్పి, నడుములో దోపుకుని, చీరని కూడా మోకాళ్ల దాకా నడుములో దోపుకుని నిప్పులు తొక్కే కోతిలా గంతులు వేసేది బూతు పంచాంగంతో, ఆమెకి లేని వ్యసనాలుగానీ..బరితెగింపుతనంగానీ...దిగజారుడుతనంగానీ లేవు. ఆవూళ్లో ఎవరిని కదిలించినా ఆమె గురించిన చేదు అనుభవంతో చెప్పే వాళ్లే, అందుకే ఆమెని ఎవరూ పనిలో పెట్టుకోరు తెలిసి తెలిసి. కాస్త చదువుకున్నవాళ్లయితే "షియీజే రచ్చెడ్ ఫీమేల్" అంటారు. మామూలు వాళ్లయితే 'బరితెగించిన ఆడది' అంటారు. చదువులేనివాళ్లయితే 'ఛినాల్' అనో దుడికి అనో అంటారు. ఒక్కళ్లు కూడా ఆమెని పేరుతో సంబోధించింది కనబడదు.

బక్కమ్మ ఆత్మవిశ్వాసం ఒకచోట బాగా దెబ్బతిన్నదెప్పుడంటే- ఒకసారి గ్రామ మోతుబరి రైతింట్లో పనిచేస్తూ ఆయన పెళ్లాం నల్లపూసల గొలుసు దొంగతనం చేసింది. అప్పుడు ఆ ఇంట్లో వున్న మనుషులందరూ ఆమె మీద కారాలూ మిరియాలూ నూరితే ఆ ఇంటాయన ఆమెను పోలీసుల కప్పగించాడు. ఆ మోతుబరి రైతు భార్య ఎవరికీ తెలీకుండా పోలీస్ ఇన్‌స్పెక్టర్ చేతిలో డబ్బున్న కవర్ని జాగ్రత్తగా అందించి, "దీన్ని వూరికే వదలకండి... దీనివల్ల వూళ్లో అందరికీ ఒక పెద్ద పీడాకారమయింది... మగాడు చెడితే వాడొక్కడికే నష్టం.. కానీ ఒక ఆడది చెడితే వందమంది మగాళ్లకి నష్టం. ఎట్టాగయినా దీని పీడా విరగడయ్యేలా చెయ్యండి" అని చెప్పింది. అంతే-

దాంతో ఆ పోలీసాయన చటుక్కున ఆ డబ్బుని జేబులో కుక్కుకున్నాడు...స్టేషన్‌కి తీసికెళ్లిన బక్కమ్మని తెగ బాదాడు, ఆ బాదే సమయంలో రెండు గట్టి దెబ్బలు దాని కొడుక్కి కూడా తగిలాయి. దెబ్బలతో సరిపుచ్చక తన ప్రతాపాన్ని రైతు భార్య మెచ్చుకుని మరో కవరందించుతుందని బక్కమ్మని ఫోటోలు తీయించి, వాటిని పోస్టర్లుగా తయారు చేయించి, అదిపేరు మోసిన గజదొంగనీ... డబ్బులీన్ని, మగాళ్లనీ దాని బారి నుంచీ కాపాడుకోండని ఆడవాళ్లని హెచ్చరించాడు పోస్టర్లద్వారా. ఆ పోస్టర్లని గ్రామంలో అందరికీ పంచిపెట్టింది చాలక బస్‌స్టాండ్‌లోనూ, పోస్టాఫీసు, పోలీస్ స్టేషను, సమీపాన వున్న రైల్వేస్టేషను..మొత్తం పబ్లిక్ గోడలకి పేస్ట్ చేయించాడు. దాంతో వూళ్లో వాళ్లూ, బయటి వాళ్లూ- ఆఖరికి ఆమెని చూడనివాళ్లకి కూడా ఆమె మీద భయం, రోత, జుగుప్స పుట్టేలాగయింది. ఆ సందర్భం తరువాత బక్కమ్మ కాస్త బక్కచిక్కింది శారీరకంగానూ, మానసికంగానూ, చాలాకాలం ఆమెకి గ్రామంలో మెతుకు కూడా పుట్టలా.

ఎనిమిదేళ్ల పసిపిల్లాడు.. మరీ ఆకలికి తట్టుకోలేని పరిస్థితి రావటంవల్ల ఆ గ్రామంలోని హెడ్ మాస్టర్ సాంబశివరావు భార్యని ఆశ్రయించింది బక్కమ్మ, ఆమె పరిస్థితికి జాలిపడ్డ సాంబశివరావు భార్య వాళ్లిద్దరికీ కడుపు నిండా భోజనం పెట్టి, కాస్త ఉపశమనం కలగజేసింది, అంతేగాక భర్తకి కూడా సిఫార్సు చేసింది "పోతే పోనివ్వండి పేద ముండ..పసిపిల్లాడితో కష్టపడుతున్నద"ని, దాంతో ఆయన స్పందించాడు ఒక కండిషన్ మీద.

పిల్లవాడు తనింట్లో వుండి, వాడికి చేతనయినవి చిన్న చిన్న పనులు చేసుకునేట్టు.. వాడి భోజనం, బట్టలు ఆయన ఏర్పాటు చేసేట్టూ.. వాడిని స్కూల్లో చేర్పించి ఆయన చదివించేట్టూ.. ముందు ముందు వాడికేదన్నా జీతం ఏర్పాటు చేస్తే దానిని వాడి తల్లికివ్వకుండా వాడిపేరు మీద పోస్టాఫీసులో జమ చేసేట్టూ ఇలా ఒప్పందం జరిగింది. కానీ వాడి తల్లి మాత్రం ఆ చుట్టుపక్కల వుండకూడదనీ, సంవత్సరానికొకసారి వచ్చి చూసిపోవచ్చనీ ఈ షరతులన్నింటికీ ఒప్పుకుంది బక్కమ్మ. దాన్లో ఆమెకి స్వార్థం లేకకాదు. వాడి బతుకు బాగుపడుతుంది.. చదువు సంధ్యలు ఏర్పడటమే కాకుండా వాడికొక మగ దిక్కుంటుందనీ.. గుళ్లోనో, బస్టాండ్‌లోనో తల దాచుకునే బదులు తన కొడుక్కి ఒక నివాసం ఏర్పడుతుందనీ.. ఎదుగుతున్న పిల్లాడి ముందు మగాళ్లతో తిరిగితే ఇబ్బందనీ.. అన్నింటికంటే పెద్ద విషయం భవిష్యత్తులో దేవుడు దయ చూపిస్తే పిల్లల్లేని హెడ్‌మాస్టరింట్లో వాడే ఒక కొడుకుగా అవుతాడనీ?

మొదట్లో వాడిని ఒదిలి వుండటం బక్కమ్మకి చాలా దుర్భరంగా వుండేది. ఒక్కోసారి చచ్చిపోవాలన్నంత బరువనిపించేది బతుకు. వాడిని ఇచ్చినప్పుడు తెలీలేదుగానీ తీరా అవతలికి పోయిన తరువాత అర్థమయింది వాడు లేని జీవితం ఆమెకెంత బరువో, ప్రతిక్షణం నీడలా.. చిన్న తోడులా వుండే ఆ పిల్లాడు ఆమె శరీరంలో ఒక భాగంగా వుండే వాడు ఎప్పుడూ అంటిపెట్టుకునే. "యోగిగా..

యోగిగా'' అంటూ వాడిని పిలుస్తూ వాడికి గోరు ముద్దలు తినిపించుతూ, వాడి బుగ్గల మీద ముద్దులు పెడుతూ, వాడికి నీళ్లు పోసి బట్టలేస్తూ, వాడికిష్టమైన నువ్వు జీళ్లు తినిపిస్తూ- అవేమీ లేవిప్పుడు. వీటన్నింటినీ చూసిన వూరి జనాలు ఆశ్చర్యపడేవాళ్లు ఆమె విషయం ఎరిగున్న వాళ్లూ, ఆమె సిగ్గుమాలిన చర్యలూ తెలుసున్న వాళ్లవటం వల్ల. ఆ రచ్చుడ్ ఫీమేల్‌కీ ఈ తల్లికీ ఎంత తేడా అని ముక్కుమీద వేలేసుకునేవాళ్లు.

* * *

కాలం దాని పనిని అది చేసుకుపోతూన్నది. యోగి అనే పిల్లవాడు పెద్దవాడయ్యాడు యుగంధర్‌గా. హెడ్‌మాస్టర్ వాణ్ణి బాగా చదివించాడు. మంచి డిసిప్లిన్ నేర్పించాడు. వాడి అలవాట్లు ముచ్చట గొలిపించేవిగా చేశాడు. బక్కమ్మ వూహించినట్లే పిల్లల్లేని సాంబశివరావు గారికి పెంపుడు కొడుకయ్యాడు వాడు. చట్ట ప్రకారం వాడిని ఆయన కొడుకుగా చేసుకున్నాడు. ఆయనకున్న ఇల్లు, పొలం, ఇతరత్రా చిన్నా చితకా ఆస్తులు వాళ్ల భార్యభర్తల తదనంతరం వాడికే చెందేలా ఏర్పాటు చేశాడు. మెడిసిన్ చదివించి డాక్టర్ని చేశాడు. బక్కమ్మ సంవత్సరానికొకసారి వచ్చి పిల్లవాణ్ణి చూసుకుని మురిసిపోయేది. వచ్చిన ప్రతిసారీ వాడి కోసం ఏదో ఒక ఖరీదయిన బహుమతిని తెచ్చేది. గడియారమనో.. బట్టలనో.. చెప్పులనో. వయసు పెరుగుతున్న కొద్దీ పిల్లవాడికి తల్లిమీద ప్రేమ తగ్గటం మొదలైంది. పెంపుడుతల్లి మీద ప్రేమ పెరగటం మొదలయింది. తల్లి గురించి చెడుగా వినటం వల్ల తల్లిమీద విలువ లేకుండా యాంత్రికంగా తీసుకునేవాడు ఆమె ఇచ్చిన బహుమతులు.

మెడిసిన్ పూర్తయి కార్డియాలజిస్ట్‌గా హైదరాబాద్‌లో సెటిలయ్యే సమయానికి సాంబశివరావు, ఆయన భార్య కన్నుమూశారు. అప్పటికే సాంబశివరాగారికి తెలిసిన పక్కవూళ్లోని ఇంకొక హెడ్‌మాస్టర్ కూతురు సౌమ్యనిచ్చి పెళ్లి చేశాడు యుగంధర్‌కి. హైదరాబాద్‌లో భార్య సౌమ్యతో సెటిలయ్యాడు యుగంధర్. డాక్టర్‌గా కొద్ది కొద్దిగా పేరు తెచ్చుకుంటున్నాడు. ఇద్దరు పిల్లలు పుట్టారు. వాళ్లని కేంద్రీయ విద్యాలయ స్కూల్లో చేర్పించాడు. తన వృత్తిలో ఏకాగ్రతనుంచి సంఘంలో పేరు ప్రతిష్టలు సంపాదించుకోవటానికి ఒక్కొక్క మెట్టూ ఎక్కుతూ వస్తూన్నాడు. తనకంటూ ఒక పేరు తెచ్చుకున్నాడు. వృత్తిలో, సిటీలో మంచి సర్జన్‌గా పేరు సంపాదించుకుంటున్నాడు. ప్రతి సంవత్సరం తన పుట్టిన రోజుకి ముందు వారంనుండీ పదిమందికి ఉచితంగా హార్ట్ సర్జరీలు చేస్తాడు. తన ఇద్దరు పిల్లలూ పెద్దవాళ్లయి, యూ ఎస్‌లో కంప్యూటర్ ఇంజనీర్లయ్యారు.

ఈలోపల బక్కమ్మ ఎట్లాగో సంపాదించింది కొడుకు అడ్రస్. ఆ అడ్రస్ పట్టుకుని హైదరాబాద్ వచ్చింది. మొదట్లో అత్తగారిని చూసిన సౌమ్య ఏవగించుకుంది... అసహ్యించుకుంది.. పురుగుని చూసినట్లు చూసింది. ఆమెనెవ్వరూ చూడకూడదని గబగబా ఇంట్లోనుంచీ తరిమేసినట్లు పంపించేసింది సిగ్గుతో. పిల్లల్ని చూస్తానంటే 'వాళ్లు స్కూలుకెళ్లారు. ఇప్పుడే రారు' అని చెప్పింది. కొడుకుని చూసి వెళతానంటే 'హాస్పిటల్లో బిజీగా వున్నారు' అని చెప్పింది. ఎట్లాగో రాత్రి అవుతూండగా మెల్లగా వచ్చింది కొడుకు ఇంటికొచ్చే సమయానికి. ఎవర్నీ లెక్కచేయకుండా కొడుకుని కలిసి అతన్ని కళ్లారా చూసుకుని, తెచ్చిన విలువైన ఒక చిన్న బంగారు గొలుసిచ్చి, ఏడుస్తూ వెళ్లిపోయింది.

ఇలా రెండు మూడు సార్లయిన తరువాత సౌమ్య ఒక ట్రంప్‌కార్డ్ తీసి చూపించింది యుగంధర్‌కి. దానితో అతను బెదిరి బెంబేలెత్తాడు. భయంతో వణికిపోయాడు. ఆ ట్రంప్‌కార్డ్ మరేదో కాదు.. గ్రామంలో పోలీసులు ఆరోజుల్లో ప్రింట్‌చేసి, ప్రచారం చేసినప్పటి పోస్టర్ అది. ఎలా సంపాదించిందో ఏమో.. మొత్తానికి సౌమ్య చేతిలో దాన్ని చూసిన యుగంధర్ నోట మాట రాలేదు. పిల్లలు పెద్దవాళ్లయితే నాయనమ్మ చరిత్ర తెలిసిన ఎవరి ముందయినా వాళ్ల పరువు పోతుందని హెచ్చరించింది. ఆమె తన ఇంటికి రాకూడదని షరతు పెట్టింది. పిల్లల నాయనమ్మ, తాతయ్యలంటే సాంబశివరావు దంపతులగానే తెలియాలని నొక్కి వక్కాణించింది. సరేనన్నాడు దారిలేని యుగంధర్. ఆ తరువాత బక్కమ్మ ఎన్ని సార్లు వచ్చినా ఆ ఇంటి తలుపులు ఆమెకు దారివ్వలేదు.


* * *

పుట్టిన రోజు వేడుకలు తారాస్థాయిలో వున్నాయి. మ్యూజికల్ నైట్ కూడా అయిపోయింది. జనాలు విపరీతమైన ఉత్సాహాల్లో తేలిపోతున్నారు. యుగంధర్‌కి సన్మానం అయిపోయింది. అతని భార్యగా సౌమ్యకి కూడా మర్యాదలు ఘనంగా జరిగాయి.

క్రితం సంవత్సరం ఇంచుమించు ఇదే సంవత్సరంలో యుగంధర్ గిలగిల్లాడిపోయాడు కడుపులో బాధతో. వెంటనే హాస్పిటల్లో ఎడ్మిట్ చెయ్యాల్సి వచ్చింది. తీరా డాక్టర్లు చెప్పిందేమిటంటే మూత్రపిండాలలో ఒకటి తీసెయ్యాలని. ఆపరేషన్ సమయంలో చాలా రక్తం పోవటంతో యుగంధర్‌కి రక్తం అవసరం కలగటమే కాక, వున్న ఇంకో మూత్రపిండం కూడా సరిగా పనిచెయ్యకపోవటంతో డాక్టర్లు చాలా తికమక పడ్డారు అతనికొచ్చిన రెండు సమస్యలతో. అతి కష్టం మీద కొంత రక్తాన్ని బ్లడ్‌బ్యాంక్ నుంచీ సంపాదించినా, అతనికున్న ఒక్క మూత్రపిండంతో అతని జీవితం గడవటం కష్టమని డాక్టర్లు అవగాహనకొచ్చేసారు. ఎవైలబుల్‌గా వున్న మూత్రపిండాలలో ఏ ఒక్కటీ అతనికి సూటవటంలా. అతనికున్న ఒక మూత్రపిండంలో ఇంకొకటి సపోర్టివ్‌గా వుంటే తప్ప అతనికి క్షేమం

## అవకాశాలు లేని ఊర్మిళా

రంగీలా ఊర్మిళా పని చాలా కష్టంగా వుంది. రాంగోపాల్ వర్మకు ఆంత్రామాలి తప్ప ఇంకెవరూ కనిపించడంలేదు. ఊర్మిళకేమో అవకాశాలు లేవు. కొత్త కొత్త అమ్మాయిలొచ్చి రంగీలాని పక్కకి తోసేసారు. ఒకవైపు వయసు ముదురుతోంది. ఒకటిరెండు ఆర్ట్ సినిమాల్లో నటిస్తే గుర్తింపు వచ్చింది కాని, జనం చూడలేదు. వెలుగు తరువాత ఎవరికైనా చీకటి తప్పదు. పెళ్లి చేసుకోడానికి ఇది కరెక్ట్ సమయం.



కాదని నిర్ధారించుకున్నారు. ఇదేమీ తెలియని పరిస్థితిలో స్పృహలో లేకుండా మూలుగుతున్నాడు యుగంధర్. బాధతో 'అమ్మా' అన్నాడు. అంటే తరువాత ఏమయిందో అతనికేదీ తెలీదు డాక్టర్లొచ్చి చెప్పేదాకా.

ఎలా తెలిసిందో ఏమో. దూరం వూళ్లో వున్న బక్కమ్మ వున్నట్టుండి వూడిపడింది హాస్పిటల్‌కి. నేరుగా యుగంధర్‌ని పర్యవేక్షించే డాక్టర్ల దగ్గరకెళ్లింది. విషయం తెలుసుకున్న ఆమె అతడు తన కొడుకని చెప్పకుండా తన మూత్రపిండాన్నీ, రక్తాన్నీ ఇస్తానంది. రెండూ అతనికి సూటవుతాయని అభిప్రాయపడ్డారు. డాక్టర్లు వెంటనే ఏర్పాట్లు గబగబా చేశారు. ఆమెకి పరీక్షలు నిర్వహించే సమయంలో డాక్టర్లు తెలుసుకున్న విషయం ఏమిటంటే ఆమె రెండు మూత్రపిండాలలో ఒకటి బావుందనీ.. రెండోది అసలు బాగాలేదనీ.

ఈ విషయం ఆమెకి చెబితే ఆమె దానికి బెదిరిపోకుండా సావధానంగా "బాగాలేనిది నాకుంచెయ్యండి.. బాగున్నది దొరకివ్వండి" ఆమె దాతృత్వానికి షాక్ తిన్న డాక్టర్లు ముందు ఒప్పుకోలా. కానీ ఆమె ప్రోద్బలం వల్ల బాగావున్న ఆమె మూత్రపిండాన్ని యుగంధర్ శరీరంలో అమర్చారు. దాంతో మృత్యుకోరల్లోకెళ్లిన అతను ఆమె ఇచ్చిన రక్తంతోనూ, మూత్రపిండంతోనూ ప్రాణధారను పోసుకుని బయటికొచ్చాడు.

ఆపరేషన్ తరువాత కుట్లతో బెడ్‌మీదున్న ఆమె మాయమైన విషయం డాక్టర్లని కలతపెట్టినా, నెమ్మదిగా పక్కకి పెట్టేశారా విషయాన్ని ఎందుకంటే ఆమె ఒక అనామక స్త్రీ.. అందులోనూ పేదరాలు.

ఆపరేషన్ తరువాత ఆరోగ్యంగా కుదుటపడి, దాదాపు మరో జన్మ పొందిన యుగంధర్ అనుకోకుండా తనకి రక్తం, మూత్రపిండం ఇచ్చిన స్త్రీ వివరాలని హాస్పిటల్ రికార్డ్స్‌లో చూసి ఆశ్చర్యపోయాడు. తనకి జన్మనిచ్చిన తల్లి! ఎప్పుడో ఆమెను తను మరచిపోయిన తరువాత.. మళ్లీ ఇప్పుడు తనకి మరొకసారి జన్మనిచ్చిన విషయానికతను కదలిపోయాడు. సిగ్గుతో కుచించుకుని కృంగిపోయాడు. ఆమెని కలవాలనున్నదని సౌమ్యతో చెప్పాడు. ఆమె ససేమిరా ఒద్దన్నది. 'కాదు.. ఒకసారి కలుస్తా' నన్నాడు. 'అలా కలిసినా, ఆమె తనింటికొచ్చినా ఆత్మహత్య చేసుకుంటా'నన్నది. ఏదీ నిర్ణయించుకోలేక మళ్లీ తన వృత్తి ధర్మంలో పడి అన్నింటినీ వదిలేశాడు. అప్పుడప్పుడు ఆ విషయం గుర్తొచ్చినప్పుడు గిల్టీగా అతని మనసు మూలిగేది అటు తల్లీ, ఇటు భార్య సెంటిమెంట్‌తో.

* * *

తనకీనాడు జరుగుతున్న, ఆర్భాటాలూ, మర్యాదలూ అన్నీ తన తల్లి తనకిచ్చినవి. ఆనాడు తన తల్లి హెడ్‌మాస్టర్ గారింట్లో తనని పెట్టకపోతే తనీనాడు ఇంత గొప్పవాడయ్యేవాడా? ఆనాడు తన తల్లి తనని ఎనిమిది సంవత్సరాల వరకూ కంటిలో పాపలా కాపాడుకోకపోతే తనీనాడు ఎక్కడుండేవాడు? సమాజానికి వ్యతిరేకమైన అన్ని పనులు తన తల్లి చేసినా ఎప్పుడూ తనని ఆమె కడుపులో దాచుకుంది. తన వంటిమీద ఏనాడూ ఆమె చెయ్యి చేసుకోవటం తనకి గుర్తులేదు. తన కోసం బిచ్చమెత్తింది. పనిపాటలు చేసింది. దొంగతనాలు చేసింది. రంకు చేసింది. చెయ్యకూడనివెన్నో చేసి, తన భవిష్యత్తుకి బంగారు బాట వేసింది. బక్కమ్మంటే వూరి జనాలకి గొంగళిపురుగులాంటి చీదరగొట్టు ప్రాణి. కానీ తనకో? ఒక ప్రేమమూర్తి.. ఒక దయగల దేవత.

* * *

మళ్లీ ఇంకొక పుట్టిన రోజు.. వేడుకలు.. అట్టహాసాలు అన్నీ మామూలుగా మొదలయ్యాయి. సన్మానం అన్నారు అదే వెల్‌విషర్స్. సరేనన్నాడు యుగంధర్. దూరంగా సభలో జనం మధ్యలో వున్న తల్లిని తెచ్చి, తనకోసం వేసి వుంచిన సింహాసనం లాంటి కుర్చీలో కూర్చోబెట్టి " ఇప్పుడు చెయ్యండి సన్మానం" అన్నాడు. అక్కడున్న వాళ్లందరూ విభ్రాంతి చెందారు సౌమ్యతో సహా.

తల్లికి జరిగే సన్మానాన్ని కళ్లారా చూస్తున్నాడు యుగంధర్. ప్యాంటు జేబులోంచీ ఏదో తీసి చేతిలో వుంచుకున్నాడు. అది ఒక చిన్న పాలిథిన్ కవర్. రంగుపోయి, బాగా వెలిసిపోయి చిన్న చిన్న ముక్కలయిపోయిన మొగలిపువ్వు రేకులు ఆ కవర్‌లో స్పష్టంగా కనిపిస్తున్నాయి. దానిలో వున్న మొగలిబొంత పరిస్థితి కూడా అలాగే వుంది.

ఆ రోజు హెడ్‌మాస్టర్‌కి యోగిగాడినిచ్చి, చివరగా ఒక్కసారి కన్నకొడుకుని దగ్గరకి తీసుకుంది బక్కమ్మ. పసిపిల్లవాడిని గుండెలకి హత్తుకుని రోదించింది. ఆ సమయంలో ఆమె చేతిలోంచీ జారి పడిపోయిన మొగలిపువ్వు రేకులు– ఆమె వెళ్లిపోయిన తరువాత వాటిని జాగ్రత్తగా తన లాగూ జేబులో పెట్టి దాచుకున్నాడు. అది పదిలంగా తన బట్టలలోనే వుంటూ వచ్చింది. తన జీవితంలో ఎన్నో మార్పులొచ్చాయి. అలాగే ఆ మొగలిరేకులకు కూడానూ. తన అన్ని మార్పులనూ అవి అతనితో రహస్యంగా పంచుకున్నాయి. అతని భావాలనెప్పటికప్పుడు అవి చదువుతూనే వున్నాయి.

రంగుపోయి, వాడి, నీరసపడిపోయి అలసిపోయిందా మొగలిపువ్వు. తన తల్లి స్థితి కూడా అంతే ఈనాడు. ఆ మొగలిపువ్వు అంతగా జీర్ణమయిపోయినా, దాని తాలూకు సుగంధం మాత్రం అతని ముక్కుపుటాలని స్పృశించింది.

గబుక్కున గుర్తొచ్చిందతనికి.. చిన్నప్పుడు ఎప్పుడు మనసులో దుఃఖం కలిగినా తల్లిని హత్తుకుందామనిపించినప్పుడు ఆ మొగలిపువ్వు దగ్గరికెళ్లేవాడు. ఆ పువ్వు తాలూకు వాసన అతన్ని తాకినప్పుడు ఆ పువ్వు అతని తల్లేనని మురిసిపోయేవాడు. మళ్లీ ఇవాళ అదే వాసన. జీవితాంతం తన కోసం ఎన్నో కష్టాలూ, అగచాట్లూ పడి, ఇవాల్టి రోజున ఎండిపోయి, ఆ పువ్వులాగే అయిపోయిన తల్లి కనిపించింది. ఆ మొగలిపువ్వు వాసనకూ, తన తల్లికి తనపట్ల వున్న పుత్రవాత్సల్యపు పరిమళానికీ ఎంతో పోలికున్నట్లనిపించిందతనికి. భగవంతుడి సృష్టికి పులకరించిపోయాడు యుగంధర్. తల్లిపట్ల ఆరాధనతో అతని కళ్ళు చెమ్మగిల్లాయి. ★

## చిలుక పలుకు



ఒక పెద్ద షిప్‌లో మెజీషియన్, ఆయన చిలుక ప్రయాణిస్తున్నారు.

ప్రయాణికులను సంతోషపరచడానికి ఒకరోజు మెజీషియన్ తన విద్యను ప్రదర్శించసాగాడు.

ఆయన ఒక ట్రిక్ చేసేసరికి జనం చప్పట్లు కొట్టారు.

వెంటనే చిలుక మాటామంతి మొదలుపెట్టి "ఆయన బొంద, ఆ ట్రిక్ చేయడం చాలా సులువు" అంటూ అసలు రహస్యాన్ని వివరించింది.

ఇలా మెజీషియన్ ట్రిక్‌లు చేయడం, అలా చిలుక లోగుట్టుని విప్పడం వరుసగా జరిగాయి.

మెజీషియన్‌కి కోపమొచ్చి "నోరు తెరిచావంటే పీకపిసికి చంపుతా' అని హెచ్చరించాడు.

మనకెందుకొచ్చిన గోల అనుకుని చిలుక గాల్లోకి కాసేపు ఎగిరి షిప్‌లోని అరటిపళ్ళ గెల వద్ద సెటిలయ్యింది.

ఆ రోజు అర్ధరాత్రి మెజీషియన్ మాంచి నిద్రలో వుండగా షిప్ మునిగిపోసాగింది. బతుకు జీవుడా అనుకుంటూ ఎవరికి వాళ్లు దూకేసారు. మెజీషియన్ కళ్లు తెరిచేసరికి మొలలోతు నీళ్లలో వున్నాడు. చచ్చీచెడి ఒక కొయ్యదుంగని పట్టుకుని నీళ్లలోకి దూకాడు.

ఆయన మునిగితేలుతూ వుండగా చిలుకొచ్చి భుజంపై వాలి తడిరెక్కలను టపటప విదిలించింది.

మెజీషియన్‌కి కోపమొచ్చి "గాల్లోకి ఎగిరిచచ్చేముందు, నన్ను కాస్త నిద్ర లేపచ్చుగా" అన్నాడు.

"ఈ పుట్టి మునిగిపోవడం కూడా మీ ట్రిక్‌లో భాగమనుకున్నానండి, చెబితే మీకేం కోపమొస్తుందోనని" ముద్దుముద్దుగా నసిగింది చిలుక.